క్లుప్తంగా

బంగారమ్మ తల్లి గుడి నిర్మాణానికి శంకుస్థాపన



కారెంపూడి: గ్రామానికి ఉత్తర దిక్కున ఉన్న తోటల్లో బంగారమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణానికి కాపులు శనివారం శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. శిథిలావస్థకు చేరిన ఆలయాన్ని తొలగించి దాని స్థానంలో నూతన ఆలయ నిర్మాణానికి వారు పూనుకున్నారు. శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ఆ స్థల శుద్ధి కోసం కార్యక్రమాలు నిర్వహించారు. నిర్మాణ పనుల ప్రారంభ కార్యక్రమంలో పలిశెట్టి కోటేశ్వరరావు(మునసబు), పెదకాపు పలిశెట్టి శ్రీనివాసరావు, కిల్లా కాశీవిశ్వనాథ్, పలిశెట్టి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలు అనుసరణీయం



మాచర్ల: ఏసుక్రీస్తు బోధనలను ప్రతి ఒక్కరికీ వివరించి ప్రజలందరూ శాంతియుతంగా జీవించేందుకు ప్రచార కార్యక్రమాన్ని ప్రతి క్రైస్తవుడు చేపట్టాలని పల్నాడు దైవ సేవకులు సహవాసం అధ్యక్షుడు జాన్‌వెస్లీ అన్నారు. ఈస్టర్ పండుగ పురస్కరించుకుని శనివారం పట్టణంలో క్రైస్తవ సంఘ నాయకులు రన్‌ఫర్ జీసెస్ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని రింగురోడ్డు సెంటర్ నుంచి క్రీస్తు బోధనల ప్రాధాన్యతను వివరిస్తూ బైబిలు గ్రంథాలను పంపిణీ చేశారు. అనంతరం పార్కు సెంటర్‌లో ప్రజలందరి క్షేమాన్ని కోరుతూ ప్రభువు ఆశీస్సులుండాలని ఆకాంక్షిస్తూ ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో పాస్టర్ బ్రహ్మానాయుడు, ఎలీషా, బాలయ్య, పీటర్‌పాల్, యోహాన్, మోహన్ బాబు, ప్రసాద్, యోహోషువాతో పాటు పలువురు విశ్వాస సేవకులు పాల్గొన్నారు.

వైభవంగా స్వామి వారి ఊరేగింపు



మాచర్ల: పట్టణంలో వేంచేసియున్న శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి దేవాలయంలో స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీచెన్నకేశవ స్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందులో భాగంగా ఉత్సవ విగ్రహాలను అలంకరించారు. అనంతరం పురవీధుల్లో స్వామి వారిని ఊరేగింపు నిర్వహించారు. అర్చకులు శ్రవణాచార్యులు, శేషాచార్యులు, అడిగొప్పల చెన్నకేశవచార్యులు స్వామి వారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారిని, అమ్మ వారిని అలంకరించారు. అనంతరం రాత్రి శేష వాహనం పై స్వామి వారిని ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓ సాంబయ్య, అధ్యక్షుడు గోపవరపు నాగేశ్వరరావు, మారం ప్రసాదరావు, రంగా చెన్నయ్య, పందిరి సాంబశివరావు, పోలిశెట్టి చంద్రశేఖర్‌రావు, మారం శ్రీనివాసరావు పలవురు భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



పిడుగురాళ్ల: పట్టణంలోని 10వ తరగతి విద్యార్థులకు చింతలపూడి చారిట్రబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మన్నెం పుల్లారెడ్డి హైస్కూల్‌లో మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చింతలపూడి చారిట్రబుల్, పల్నాడు హాస్పటల్ డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోను కాకుండా ఉండాలని, వేసవి కావడంతో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల ఈ మజ్జిగ ప్యాకెట్లను విద్యార్థులకు అందజేస్తున్నామని తెలియజేశారు.

నేడు అడిగొప్పల సర్పంచ్ బాధ్యతల స్వీకరణ

దుర్గి: మండల పరిధిలోని అడిగొప్ప గ్రామ సర్పంచ్‌గా నలబోతు వెంకటేశ్వర్లు (చిన బ్బాయి) ఆదివారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. గతంలో గ్రామ పెద్దల సమక్షంలో జరిగిన ఒప్పందం ప్రకారము ప్రస్తుతం సర్పంచ్ గా విధులు నిర్వహిస్తున్న నాలి రామయ్య, రాజీనామా చేయడంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆదివారం సాయంత్రం 7.30గం''లకు స్థానిక ఉట్ల స్తంబాల సెంటర్ ప్రాంగణంలో ప్రమాణ స్వీకారోత్సవాన్ని ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేశారు.

జగనన్నే మా భవిష్యత్ మా నమ్మకం



గడపలకు వెళ్లే ముందు ప్లకార్డులు ప్రదర్శిస్తున్న ప్రజాప్రతినిధులు, సచివాలయాల కన్వీనర్లు, వలంటీర్లు, గృహ సారథులు



పథకాలు వివరిస్తూ స్టిక్కర్లు ఆవిష్కరిస్తున్న మైనార్టీ నాయకులు



రెడ్డిపాలెంలో ప్లకార్డులు ప్రదర్శిస్తున్న ఎంపీపీ శారదాశ్రీనివాసరెడ్డి, పార్టీ నేతలు



సెల్‌ఫోన్‌ల పై జగనన్న స్టిక్కర్లను చూపిస్తున్న వలంటీర్లు, గృహసారథులు, స్థానికులు

కారెంపూడి: జగనన్నే మా భవిష్యత్..మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం మండలంలో రెండవ రోజు శనివారం చైతన్యవంతంగా కొనసాగుతోంది. మండలంలో 15 గ్రామాల్లో సచివాలయ కన్వీనర్, వలంటీర్లు, గృహసారథులు ఆయా గ్రామాల స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకుల సారథ్యంలో గడపలకు వెళ్లి ప్రభుత్వం ఇప్పటికి వరకు చేకూర్చిన లబ్ధిని వారికి వివరిస్తున్నారు. లబ్ధి పట్ల కృతజ్ఞతలు తెలిపే వారు టోల్ ఫ్రీ నంబరు : 82960 82960 నంబరుకు సైతం మిస్డ్ కాల్ ఇచ్చి ప్రభుత్వానికి తమ మద్దతు తెలుపుతున్నారు. అలా మిస్డ్ కాల్ ఇచ్చిన వారికి వెంటనే మీరు చూపుతున్న అభిమానానికి సీఎం ధన్యవాదాలు తెలుపుతూ వాయిస్ సందేశం వారికి వినిపిస్తోంది. ఇంకో విశేషమేమంటే ఇలా మద్దతు తెలిపిన వారికి రూ. 2 లక్షల బీమా సౌకర్యం ఆ కుటుంబానికి వర్తించనున్నట్లు తెలుస్తోంది. కారెంపూడి, నరమాలపాడు, చింతపల్లి, ఒప్పిచర్ల, మిరియాల గ్రామాల్లో జరుగుతున్న కార్యక్రమాలను ఎంపీపీ మేకల శారదాశ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ షేక్ షఫీ, జిల్లా వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ షేక్ అక్బర్, ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, మండల గ్రామ సచివాలయాల కన్వీనర్ అల్లు వెంకటేశ్వరరెడ్డి తదితరులు పర్యవేక్షించారు. కారెంపూడిలో జరిగాన కార్యక్రమంలో సర్పంచ్ రమావతు ప్రమీలాభాయి తేజానాయక్, పాతూరి రామిరెడ్డి, చీతిరాల కోటేశ్వరరావు, కరాలపాటి సుబ్బారావు, గుండా శ్రీనివాసరావు, చల్లా ప్రసాద్, ఆళం భాస్కరరెడ్డి, కొమ్ము చంద్రశేఖర్, షేక్ ఆరీఫ్, వేముల లింగయ్య, పలిశెట్టి ఆంజనేయులు, పలిశెట్టి వెంకటేశ్వర్లు, మర్రి శేషయ్య, జొన్నలగడ్డ శ్రీను, అన్నపరెడ్డి రాము తదితరులు పాల్గొన్నారు. ఒప్పిచర్లలో మాజీ ఎంపీపీ పంగులూరి చినవెంకటనర్సయ్య, ఓగూరి రామయ్య, రామదేని ఆంజనేయులు, ఇరికెదిండ్ల లాజర్ తదితరులు పాల్గొన్నారు. ఏదైనా సంక్షేమ పథకం అందలేదని ఎవరైనా ఫిర్యాదు చేస్తే ఆ సమస్యను నమోదు చేసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి ఆ సమస్యలను పరిష్కరించనున్నట్లు మండల సచివాలయాల కన్వీనర్ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.

వెల్దుర్తిలో: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని మూడు జిల్లా వైఎస్సార్ సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి మండలంలోని కొత్తపుల్లారెడ్డిగూడెంలో శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి గడపకు వెళ్లి వారికి అవగాహన కల్పించాల్సిన బాధ్యత వలంటీర్లు, గృహసారథులు, మండల కో ఆర్డినేటర్లకు ఉందన్నారు. వీరందరూ గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరించడంతో పాటు ప్రతి ఇంటికి, ఫోన్‌లకు స్టిక్కర్లు అంటించారన్నారు. పథకాలు అందని వారుంటే వారికి పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ఏడు రోజుల పాటు రాష్ట్రంలోని ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న చేస్తున్న పనులను తెలపాలన్నారు.

కెపిగూడెం ఇన్‌చార్జి సర్పంచ్‌గా బూడిద

కొత్తపుల్లాగూడెం ఇన్‌చార్జి సర్పంచ్‌గా బూడిద వెంకటేశ్వర్లును శనివారం మూడు జిల్లా వైఎస్సార్ సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో ఇన్‌చార్జి సర్పంచ్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో సర్పంచ్ గా పనిచేసిన కేతావత్ పాండు నాయక్ దీర్ఘకాలిక సెలవు పెట్టడంతో ఉప సర్పంచ్‌గా ఉన్న బూడిద వెంకటేశ్వర్లు ఇన్‌చార్జి సర్పంచ్ బాధ్యతలు స్వీకరించారు. గత పంచాయతీ ఎన్నికల్లో ఒప్పందం మేరకు దీర్ఘకాలిక సెలవు పెట్టిన కేతావత్ పాండు నాయక్ ను మూడు జిల్లా వైఎస్సార్ సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి అభినందించారు. నూతనంగా ఇన్‌చార్జి సర్పంచ్ బూడిద వెంకటేశ్వర్లును అభినందించారు. కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు చింతా శివరామయ్య, జెడ్పీటీసీ కేతావత్ రూప్లీ బాలునాయక్, సర్పంచ్‌లు పిన్నెల్లి వెంకటరెడ్డి, తోట శ్రీనివాసరావు, కాయకోకుల రామాంజనేయులు, మాజీ సర్పంచ్‌లు తోట ఆంజనేయులు, నర్రావుల అయ్యన్న, చింతా ఆదినారాయణ, ఈడెబోయిన వెంకయ్య, మోదుగుల వెంకటరెడ్డి, ఎంపీడీఓ ప్రసాద్, పంచాయితీ కార్యదర్శి మకట్‌లాల్, గృహ సారథులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పథకాల పై ఇంటింటికీ విస్తృత ప్రచారం

మాచర్ల: పట్టణంలో ప్రతి గడపకు వైఎస్సార్ సీపీ సచివాలయ కన్వీనర్లు, కౌన్సిలర్లు, గృహసారథులు జగనన్నే మా భవిష్యత్ మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అందులో భాగంగా పట్టణంలోని 27, 28 వార్డుల్లో కౌన్సిలర్ షేక్ మస్తాన్, షేక్ సుభాని, ట్రాక్టర్ కరిముల్లాల ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ సచివాలయ కన్వీనర్లు వాచి సుభాని, గృహసారథులు ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించి స్టిక్కర్లు అంటించారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అంగార్‌బాషా, కణితి మస్తాన్, అన్వర్ భాషా, రహమాన్‌లు నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు మైనార్టీ నాయకులు, పలువురు గృహ సారథులు, సచివాలయ పరిధిలోని వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజల చెంతకే పాలన.. జగనన్నే మా భవిషత్తు

గురజాల : జవాబుదారీతనంతో ప్రజల్లోకి వెళ్లే ధైర్యం వైఎస్సార్ సీపీ పార్టీకే ఉందని వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ కుక్కమూడి అన్నారావు, నగర పంచాయతీ విప్ కె అనిల్‌కుమార్‌లు అన్నారు. సచివాలయం-4 పరిధిలోని 10వ వార్డులో జగనన్నే మా భవిష్యత్తు ...మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి వారికి వచ్చిన సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా వారి సమస్యలను కూడా తెలుసుకుని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించే విదంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హతే ప్రమాణీకంగా చూస్తూ ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించే విదంగా సీఎం వైస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన అందించడం జరుగుతుందన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా చేస్తున్న ఘనత ఒక్క వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రతి ఒక్కరితో మాట్లాడి వారిని అడిగిన తరువాతనే ఇంటికి స్టిక్కర్ వేయాలన్నారు. కార్యక్రమంలో సచివాలయం ఇంచార్జి కనకం ఆదినారాయణదత్తు, గృహసారథి గురజాల పుల్లాచారి, వలంటీర్ మురళీకృష్ణలున్నారు.

మాచర్ల రూరల్: వైఎస్సార్ సీపీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం నుంచి ప్రారంభించిన జగనన్నే మా భవిష్యత్ మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం మండలంలోని ప్రతి గ్రామ గ్రామానా కన్నుల పండుగగా కొనసాగుతుంది. మండలంలోని కంభంపాడు, కొత్తపల్లి, గన్నవరం, కొప్పునూరు, రాయవరం, అచ్చమ్మకుంట, భైరవునిపాడు, తాళ్ళపల్లి, కొత్తూరు పలు గ్రామాలలో పార్టీ ఇచ్చిన ప్రశ్నావళిని ప్రజల ముందు ఉంచి సమాధానాలు రాబట్టి ఇళ్ళకు స్టిక్కర్లు అంటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బూడిద శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ పోతురెడ్డి సుజాత కోటిరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ శేరెడ్డి వీరారెడ్డి, సర్పంచ్ ఓరుగంటి జయప్రకాష్‌రెడ్డి, ఆరికట్ల చంద్రారెడ్డి, శివారెడ్డి, గాలయ్య, కృష్ణ పాల్గొన్నారు.

దాచేపల్లి : జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే కార్యక్రమానికి ప్రజల నుంచి విశేషస్పందన లభిస్తుంది. నగర పంచాయతీతో పాటు గ్రామాల్లో శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమాల్లో నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య, జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, ఎంపీపీ కటకం జయశ్రీ, వైఎస్సార్ సీపీ మండల, పట్టణ కన్వీనర్లు కోట కృష్ణ, షేక్ సుభానీ, నగర పంచాయతీ మాజీ చైర్మన్ మునగా పున్నారావు, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మునగా నిమ్మయ్య, మాజీ సర్పంచ్‌లు కార్యకర్తలు పాల్గొన్నారు.

పిడుగురాళ్లరూరల్: వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చినప్పటికి నుంచి లబ్దిదారులకు ప్రభుత్వం చేసిన మేలు గురించి తెలియజేస్తే చాలు అని మండల కన్వీనర్ చల్లా పిచ్చిరెడ్డి అన్నారు. మండలంలోని కామేపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో శనివారం జగనన్నే మా నమ్మకం, జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ బోమిరెడ్డి యల్లారెడ్డి, సర్పంచ్‌లు షేక్ ఖాశీంబి, గోళ్ల హనుమంతరావు, ఎంపీటీసీలు శ్రీనివాసరావు, నాగిరెడ్డి, గ్రామ ఇన్‌చార్జిలు వెన్నా శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మాజీ ఎంఈఓ రామిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు రామిరెడ్డి, అంజిరెడ్డి, ఆదిరెడ్డి, సిరిప్రతాప్, మాబు పాల్గొన్నారు.

దుర్గి: వైఎస్సార్ సీపీ పిలుపు మేరకు మండల పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుంది. కంచరగుంట, నెహ్రూనగర్ తండాలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల గ్రామ సచివాలయ కన్వీనర్ బొబ్బా సీతారాంరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న పాలన గురించి తెలుసుకునే అతిపెద్ద కార్యక్రమం జగనన్నే మా భవిష్యత్తు అని అన్నారు. సీనియర్ నాయకులు మాదాసు వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ బొంత కృష్ణ, నెహ్రూనగర్ తండా సర్పంచ్ సుబ్రహ్మణ్యం నాయక్,, కల్లూరి రాజేష్, మాదాసు శ్రీరామమూర్తి, బీర్నిడి దానయ్య, అంజయ్య, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రెంటచింతల: రెంటచింతలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్నే మా భవిష్యత్...మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం పార్టీ రాష్ట్ర యువజన నాయకులు మోర్తల ఉమ శనివారం ప్రారంభించారు. ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, పార్టీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు గృహ సారథులు ప్రజలతో మమేకమై సీఎం జగన్ ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.

వందేభారత్ రైలుకు ఘనస్వాగతం



వందేభారత్ రైలులో ప్రయాణిస్తున్న ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి

దాచేపల్లి : వందేభారత్ రైలుకు ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి శనివారం ఘనస్వాగతం పలికారు. సికింద్రాబాద్ నుంచి నడికుడి రైల్వేస్టేషన్‌కు శనివారం మధ్యాహ్నం 2.37 గంటలకు చేరుకున్న వందేభారత్ రైలు ఎమ్మెల్సీ జంగా స్వాగతం పలికి రైలు ఎక్కారు. ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉందని ఆయన చెప్పారు. అదేవిధంగా బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ అంబటి నవకుమార్ కూడా ఈ రైలుకు స్వాగతం పలికారు. విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఎమ్మెల్సీ జంగా వెంట నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సాంబయ్య, మాజీ సర్పంచ్‌లు మందపాటి రమేష్‌రెడ్డి, బుర్రి విజయ్‌కుమార్‌రెడ్డి, వైస్ చైర్మన్లు కొమెరబత్తిన విజయ్‌కుమార్, షేక్ ఖాదర్‌భాషా, మాజీ ఎంపీపీ అంబటి శేషగిరిరావు, మాజీ సర్పంచ్ మాశెట్టి పుల్లారావు తదితరులున్నారు.

28వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలి

రెంటచింతల: స్థానిక ఏపి గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో వివిధ తరగతుల్లో ఇంగ్లిష్ మీడియంలో 2023-24 విద్యాసంవత్సరం ప్రవేశం కోరు బాలురు ఈ నెల 28వ తేదీలోపు పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ ఎస్ మోహన్ కోరారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖాళీలను తరగతుల వారిగా రోస్టర్ విధానంలో భర్తీ చేయడం జరుగుతుందన్నారు. ఎస్టీలకు 78 శాతం, ఎస్సీలకు 12 శాతం, బీసీలకు 5 శాతం, ఓసిలకు 2 శాతం, పీహెచ్‌సీలకు 3 శాతం చొప్పున రిజర్వేషన్ అమలు చేస్తామన్నారు. 5వ తరగతిలో 50 ఖాళీలు, 6వ తరగతిలో మూడు ఖాళీలు, 9వ తరగతిలో 10 ఖాళీలు ఉన్నాయన్నారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 29వ తేదీన పాఠశాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. దరఖాస్తుతో పాటు స్టడీ సర్టిఫికెట్, ఆధార్ నకలు, రెండు పాస్‌పోర్టు ఫోటోలు, రేషన్‌కార్డును జత చేసి అందచేయాలన్నారు. 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఆంగ్లమాధ్యమంలో విద్య బోధించడం జరుగుతుందన్నారు.

పల్లెపల్లెకు వైఎస్సార్ కంటి వెలుగు



రోగులకు కంటి పరీక్షలు చేస్తున్న పీఎంవోఏ సాంబశివరావు

పిడుగురాళ్లరూరల్: కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని కరాలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ కేవీ నాగిరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి అన్నారు. మండలంలోని కామేపల్లి గ్రామంలో వైఎస్సార్ హెల్త్ క్లీనిక్‌లో వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పీఎంఓఏ వైద్యులు సాంబశివరావు 60 సంవత్సరాలు పై బడిన వారికి కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి పరీక్షలు నిర్వహించిన అనంతరం చికిత్స అవసరమైన వారికి ఏరియా హాస్పటల్‌కు రిఫర్ చేశారు. ఈ కంటి పరీక్షలలో 170 మంది పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు ఏడుకొండలు, శౌరులు, సీహెచ్‌వోలు సాయి, మనోజ్ కుమార్, ఏఎన్ఎం కృష్ణకుమారి, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు



గర్భిణులకు సీమంతం చేస్తున్న కమిటీ సభ్యులు

మాచర్ల: రాష్ట్రంలో ప్రతి మహిళా ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వాసుపత్రిని, ఆరోగ్యశాఖను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బలోపేతం చేశారని, అందులో భాగంగా మహిళలు ఆరోగ్యంగా ఉండేందుకు వైద్యసిబ్బంది కృషి చేస్తున్నారని డా'' గూని దాక్షాయని అన్నారు. శనివారం పట్టణంలోని 17 వ వార్డులో వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాల మహోత్సవాలు నిర్వహించారు. ప్రతి సీమంతం చేయించుకున్న మహిళకు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం ఆశీర్వదించారు. అధ్యక్షుడు ఓరుగంటి చెన్నకేశవరావు ఆధ్వర్యంలో సీమంతం కార్యక్రమం జరిపారు. ఇప్పటికీ మూడు దఫాలుగా ఈ కార్యక్రమం జరిపినట్లు తెలిపారు. పలు అంగన్‌వాడీ కేంద్రాలకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గోలి శ్రీనివాసరావు, శేషసాయి, కౌన్సిలర్ ఎం శ్రీనివాసరావు, అల్లం కోటిరెడ్డి, అర్జున్‌రావు, బచ్చు రాజ్‌కుమార్, మేడా వెంకటలక్ష్మి, గిరిజా కుమారి, వ్యవస్థాపక అధ్యక్షుడు తిరివీధి వెంకట నాగేశ్వరరావు, సూపర్‌వైజర్ దుర్గ, అంగన్‌వాడీ టీచర్ మారం రుక్మిణి తదితరులున్నారు.

సమష్టిగా పార్టీ కోసం కృషి చేద్దాం

ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



మాచర్ల రూరల్: అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సీఎం జగనన్న సాగిస్తున్న పాలనను ప్రతి గడప గడపకు తీసుకువెళ్లి రానున్న ఎన్నికల్లో మళ్లీ పట్టం కట్టే విధంగా సమష్టిగా పనిచేద్దామని ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం మండలంలోని లచ్చంబావి నూతన సర్పంచ్ పదవీ ప్రమాణ స్వీకారంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మ్యానిఫెస్టోలో చెప్పినట్లు 98 శాతం హామీలను అమలు పరిచి పార్టీలు, కులాల, మతాలకతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందించిన జగనన్న పాలన మనందరికీ గర్వకారణమన్నారు. ఒప్పందం ప్రకారం పదవిని వీడిన కంబాల చిన వెంకయ్య సేవను అభినందిస్తూ నూతన సర్పంచ్ ఆకనబోయిన వెంకటేశ్వర్లు అందరినీ కలుపుకొని పోయి గ్రామాభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బూడిద శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు పోతురెడ్డి సుజాత కోటిరెడ్డి, ఎంపీటీసీలు శ్రీనివాసరెడ్డి, రంగానాయక్, నాయకులు మాద్యానాయక్, రవినాయక్, బాబునాయక్, బూడిద పాండు తదితరులున్నారు.

సుందరాచారిని తెలుగుజాతి స్మరించుకోవాలి

రెంటచింతల: తెలుగువారికంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చి వారి ఉనికి ప్రపంచానికి చాటిన మా తెలుగు తల్లికి మల్లెపూదండ గీత రచయిత శంకరంబాడి సుందరాచారిని ఎప్పటికీ తెలుగు జాతి స్మరించుకోవాలని వైఆర్ఎస్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ యేచూరి వెంకటసైదయ్య అన్నారు. శనివారం శంకరంబాడి సుందరాచారి వర్ధంతిని పురస్కరించుకుని రెంటచింతలలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో నారాయణపురం శ్రీనివాసరావు, గాదె లూర్ధుమర్రెడ్డి, గాదె కిరీటిరెడ్డి, పాగరుబాబు, అనిల్‌కుమార్ తదితరులున్నారు.

సోదరభావం కలిగివుండాలి



గురజాల : ప్రతి ఒక్కరూ సోదరభావం కలిగి వుండాలని వైద్యుడు చల్లగుండ్ల శ్రీనివాస్ అన్నారు. స్థానిక వీఎంఎస్ క్లబ్‌లో శుక్రవారం రాత్రి చల్లగుండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షలు సందర్భంగా ముస్లింలు ఉపవాస విరమణ చేయించి వారికి మిఠాయిలు తినిపించారు. ప్రతి ఒక్కరూ ధార్మిక చింతన కలిగి వుండాలన్నారు. పవిత్ర రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైనదన్నారు. ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముస్లిం పెద్దలు వైద్యుడు చల్లగుండ్ల శ్రీనివాస్‌ను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ముస్లీం పెద్దలు, ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో అలర్లు సృష్టిస్తే చర్యలు తప్పవు

సీఐ కె ప్రభాకర్

గురజాల : గ్రామాల్లో అలర్లు సృష్టిస్తే చర్యలు తప్పవని సీఐ కె ప్రభాకర్ సూచించారు. నగర పంచాయతీ జంగమ హేశ్వరపురంలో శనివారం రాత్రి ఎస్పీ ఆదేశాల మేరకు ఫ్రెండ్లీ పోలీస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రశాంత వాతావరణంకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. గ్రామాల్లో అలర్లు సృష్టిస్తే క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో ఎటువంటి గొడవలు జరగకుండా అందరూ కుటుంబ సభ్యులతో ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలన్నారు. ఎవరైనా అల్లర్లుకు పాల్పడితే వారిపై రౌడీషీట్ ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు. ఒక్కసారి రౌడీషీట్ ఓపెన్ అయితే జీవితాంతం ఇబ్బందులు పడాల్సివస్తుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు అశోక్, బి ఆనంత కృష్ణ, నగర పంచాయతీ చైర్మన్ పోలు పవన్మయి వీరారెడ్డి, మాజీ ఎంపీపీ వీరంరెడ్డి అమరారెడ్డి, తదితరులున్నారు.

సింగరుట్ల క్షేత్రంలో నారసింహహోమం

కారెంపూడి: ప్రసిద్ధ సింగరుట్ల దివ్య క్షేత్రంలోని లక్ష్మీనారసింహస్వామి వారి దేవాలయంలో స్వాతి నక్షత్రం రెండవ శనివారాన్ని పురస్కరించుకుని సుదర్శన నారసింహ హోమాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు మారేపల్లి సత్యనారాయణాచార్యులు, విజయ్‌కుమారాచార్యులు హోమాన్ని నిర్వహించారు.